


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 18 జనవరి 2026




### మహిళా పారిశ్రామిక వేత్తల ఆలోచనలకు

# రైజ్ ద్వారా కార్యరూపం

- రాష్ట్రంలోనే రూరల్ ఇన్నొవేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ఏర్పాటు అయిన తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాకు గుర్తింపు
- రైజ్ సెంటర్ నిర్వహణకు నీతి అయోగ్‌కు 1.67 కోట్ల ప్రతిపాదనలు
- జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలను చేయాలన్నదే లక్ష్యం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** మహిళా పారిశ్రామికవేత్తల ఆలోచనలకు రూరల్ ఇన్నొవేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్) ద్వారా కార్యరూపం ఇస్తున్నామని.. జిల్లాలో 5 వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలగా తయారుచేసి ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్నీ నేరవేర్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నేరవేర్చేందుకు రాష్ట్రంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నీతి అయోగ్ ద్వారా ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి జిల్లా పరిషత్ ఆవరణంలో ఏర్పాటు చేసిన రూరల్ ఇన్నొవేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రేన్యూర్షిప్ సెంటర్ (రైజ్)ను శనివారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పరిశీలించి మహిళా పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 5వేల మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశామని ఇప్పటికే 1000

మిగతా 2లో

# రహదారులంతా ఆక్రమణలు



- రహదారులకి అడ్డంగా తరుచు ప్లెక్సీల ఏర్పాటు
- తరచు ప్రమాదాలకు నిలయంగా రహదారులు
- రోడ్లు మార్జిన్లు, మలుపుల కనపడకుండా ఇష్టానుసారంగా ప్లెక్సీలు

**నాగాయలంక జనవరి 17 మేజర్ న్యూస్ :** పాడి పంటలకు, పసుసంపదకు, మత్స్య సంపదకు, నిలయమైన దివిసీమ ప్రాంతంలోని నాగాయలంక మండల పరిధిలో 22 మైనర్ గ్రామపంచాయతీలు ఒక మేజర్ గ్రామపంచాయతీ కలదు. తరచూ తీరప్రాంత గ్రామల నుండి రొయ్యలు చేపలు పీతలు సముద్ర ఉత్పత్తులు దూరపు ప్రాంతాలైన విశాఖపట్నం, మద్రాస్, మహారాష్ట్ర, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు మత్స్య సంపద నిత్యం ఎగుమతి జరుగును. మత్స్య సంపద కొరకు అనునిత్యం ఇతర ప్రదేశాల నుండి దివిసీమ ప్రాంతంలోని నాగాయలంక గ్రామం నుండి

2



# జిల్లా ప్రగతిని వివరించేలా శకటాల రూపకల్పన చేయాలి

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనవరి 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీసు కవాతు మైదానంలో జరిగే జిల్లా స్థాయి వేడుకలకు జిల్లా ప్రగతిని వివరించేలా శకటాల రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో

మిగతా 2లో...

# బీబీజీ సంక్రాంతి సంబరాలు



## లక్కీడ్రాలో ఉచిత ప్లాట్ పంపిణీ.. కొత్త కొనుగోలుదారులకు భారీ ఆఫర్లు

**గుంటూరు, జనవరి 17, మేజర్ న్యూస్ :** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ) సంక్రాంతి పండుగ వేళ తమ వినియోగదారులకు అదిరిపోయే కానుకలను ప్రకటించింది. "ఫ్రీ రిజిస్ట్రేషన్ నుండి ఫ్రీ ప్లాట్ వరకు" పేరుతో నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం భారీ లక్కీ డ్రాను నిర్వహించి విజేతను ప్రకటించింది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు)లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మొదటి 100 మంది కస్టమర్ల నుంచి లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేశారు. ఈ డ్రాలో మాచర్లకు చెందిన వి.కిరణ్ అదృష్ట విజేతగా నిలిచారు. బీబీజీ సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా విజేతకు బెవర్లీ హిల్స్ కాజాలో 30 లక్షల విలువైన 133.33 చదరపు గజాల ప్లాట్‌ను ఉచితంగా అందజేశారు. మిగతా 99 ప్లాట్ యజమానులకు రూ. 10,000 గిఫ్ట్ కూపన్లు బహుమతిగా లభించడం ఆశ్చర్యకరమైన సంతృప్తినిచ్చింది.



**కొత్త ఆఫర్ : ఉచిత రిజిస్ట్రేషన్, స్మార్ట్ టీవీ**

వినియోగదారుల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి, బీబీజీ మేనేజ్‌మెంట్ మరిన్ని పండుగ ఆఫర్లను ( జనవరి 14 నుండి 16 వరకు) ప్రకటించింది. కొత్తగా ప్లాట్లు కొనుగోలు చేసే వారికి ఉచిత రిజిస్ట్రేషన్: ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఛార్జీల భారం లేకుండా సంస్థే భరిస్తుంది నిర్ణీత గడువులోగా ప్లాట్ బుక్ చేసుకున్న వారికి 55 అంగుళాల భారీ స్మార్ట్ ఎల్ఈడీ టీవీని ఉచితంగా అందజేయ నున్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఎండీ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... "పారదర్శకత, కస్టమర్ల సంతృప్తికే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, సామాన్యులకు కూడా ప్లాట్ సొంతం చేసుకునే అవకాశాన్ని కల్పించడమే బీబీజీ లక్ష్యమని" ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సహచరులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు పాల్గొన్నారు. మరిన్ని వివరాల కోసం వినియోగదారులు 040 - 6903 2244 నంబర్‌ను సంప్రదించవచ్చు లేదా https://amaravati.bbgindia.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

# డోకిపర్రు మహాక్షేత్రంలో ముగిసిన సుందరకాండ పారాయణం

## పారాయణం చేసిన ఎం ఎస్ రామారావు మనుమడు సుందరదాస్

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలో శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గత వారం రోజులులుగా సుందరకాండను తెలుగులో అనువదించిన ఎం ఎస్ రామారావు పేరిట ఏర్పాటు చేసిన ట్రస్ట్ నిర్వాహకులు, ఆయన మనుమడు ఎం ఎస్ సుందర దాస్ సుందరకాండ పారాయణం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి విశేషమైన స్పందన లభించింది.

పెద్ద సంఖ్యలో భక్తులు భాగస్వాములు అయ్యారు. సుందరకాండ పారా యణ అనంతరం సీతారాముల కల్యాణం నిర్వహిం చడంతో భక్తులు



అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సుందరకాండ పారాయణం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఆలయ ధర్మకర్తలు సుందరకాండ పారాయణం చేసిన ఎం ఎస్ సుందర దాస్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

# వేంకటేశ్వరునికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జనవరి 17 :** డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.







## పాస్టర్ నాగరాజు అంతిమయాత్రలో ఎమ్మెల్యే

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో మన్యం జేజి బాబు బావ పాస్టర్ పామర్తి నాగరాజు మరణించగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతేకాక నాగరాజు అంతిమయాత్రలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును లబ్ధిదారులకు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం సాయంత్రం అందజేశారు. గ్రామానికి చెందిన గుంటూరు నవనీతం కు 10వేల రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు కాగా ఆ చెక్కును కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లిపర బాబి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమవారం గ్రామసభ



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామపంచాయతీలో రీఘ నెల 19 సోమవారం మధ్యాహం 2 గంటలకు గ్రామ సభ నిర్వహించబడును. ఈ గ్రామ సభలో చల్లపల్లి తాసిల్దార్ అధ్యక్షత వహించెదరు ఈ కార్యక్రమంలో పురిటిగడ్డ గ్రామంలోని రి సర్వేలో భాగంగా పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము రాజముద్రతో ఏర్పాటు చేయడం జరిగినది ఈ సభలో ప్రతి ఒక్క రైతు పాల్గొని మీయొక్క పట్టాదారు పాస్ పుస్తకమునకు నమూనాను సరిచూసుకొని ఆమోదం తెలపాల్సిందిగా తహసీల్దార్ వనజాక్షి తెలిపారు.

## కనులపండువగా శ్రీ సీతారామ కళ్యాణం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుందరకాండ పారాయణ మహోత్సవం సందర్భంగా సీతారామ కల్యాణం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. సీతారామ కల్యాణోత్సవం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీవీ కష్ణారెడ్డి, సుధారెడ్డి పర్యవేక్షణలో కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ, పీవీ సుబ్బారెడ్డి, సుమలత, పీ నాగిరెడ్డి, ప్రసన్న, రాకేష్ రెడ్డి, హరిణి, వారి బంధు వులు మిత్రులతో పాటు పెద్దసంఖ్య లో భక్తులు ఈ కల్యాణంలో పాల్గొన్నారు.



# ప్రజల విశ్వాసంతో నడిచే కో ఆపరేటివ్ బ్యాంకులపై కేంద్రం పెత్తనం సరికాదు

**రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులకు**
**రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఎన్నికలు నిర్వహించాలి**

**నాఫ్కాబ్ డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు**



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** దేశ సహకార అర్బన్ బ్యాంకింగ్ వ్యవస్థకు 121 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉందనీ, కో ఆపరేటివ్ బ్యాంకులు ప్రజల విశ్వాసంతో నడిచే సంస్థలనీ, వాటిపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేయాలని చూస్తోందని ది నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ అండ్ క్రెడిట్ సొసైటీ(నాఫ్కాబ్) డైరెక్టర్ చలసాని రాఘవేంద్రరావు విమర్శించారు. శనివారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగిన విలేకర్ల సమావేశంలో రాఘవేంద్రరావు మాట్లాడుతూ, బ్యాంకింగ్ నియంత్రణ చట్టానికి 2020లోనూ, 2025 లోనూ కేంద్ర ప్రభుత్వం చేసిన రాజ్యాంగ వ్యతిరేక సవరణలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సహకారరంగంపై రాజకీయ కోణంగా పెత్తనం చేసేందుకు కేంద్రం ముందుకు వెళుతోందని ఆరోపించారు. ప్రపంచ వ్యాప్తంగా 2025ను అంతర్జాతీయ సహకార సంవత్సరంగా జరుపుకుంటూ బలోపేతానికి నిర్దిష్ట చర్యలు తీసుకుంటున్న తరుణంలో ప్రజాస్వామిక స్వభావాన్నే మార్చివేసేలా కేం ద్రం చర్యలు చేపట్టడం దురదృష్టకరమన్నారు. కేంద్రం పెత్తనంపై నిలదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నోరు పెదపకపోవటం విచారకరమన్నారు. వ్యవసాయంతో పాటు చిన్నశాఖగా ఉన్న సహకార శాఖను 2019లో ప్రత్యేక మంత్రిత్వ శాఖగా ఏర్పాటుచేసి వ్యవసాయంతో సంబంధంలేని హోం మంత్రి అమిత్ ను సహకార శాఖ మంత్రిగా నియమించటం చూస్తే రాజకీయ కోణం ఉందని అందరూ అనుమానిస్తున్నట్లు చెప్పారు. దేశంలో కోవిడ్ సంక్షోభంలో లాక్డౌన్లో ఉండగా 2020లో హఠాత్తుగా బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంలో సహకార అర్బన్ బ్యాంకులు, బ్యాంకింగ్ కంపెనీలకు ఉన్న వ్యత్యాసాలను తొలగిస్తూ తొలుత ఆర్డినెన్స్ జారీ చేసి, తదుపరి ఎటువంటి చర్చలు పార్లమెంటులో ఆమోదింపచేశారని తెలిపారు. సహకార బ్యాంకులు అనే పదాన్ని బ్యాంకింగ్ కంపెనీగా సైతం మార్పుచేశారన్నారు. సహకార రంగం రాష్ట్రాల జాబితాలో అంశమనీ, పరిపాలనా అంశాలు, ఎన్నికలు తదితర అంశాలు రాష్ట్రాలు మాత్రమే చేయాలనీ, కేంద్ర ప్రభుత్వ చట్టం వాటిని ఉల్లంఘించేలా రూపొందించినట్లు తెలిపారు. షేరుధనం వాపసు నిషేధం, రెండు అర్బన్ బ్యాంకులను నిర్బంధంగారిజర్వ్ బ్యాంక్ విలీనం చేసే అధికారం, అర్బన్ బ్యాంకుల డైరెక్టర్లు పదేళ్లకు మంచి ఉండరాదని ఇలా అనేక మార్పులు చట్టసవరణ ద్వారా చేశారని అవి పూర్తిగా ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేఖమైనవని విమర్శించారు. పార్లమెంటు సభ్యులకు సైతం వర్తించని అర్హతా నిబంధనలు ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ఎన్నికయ్యే డైరెక్టర్లకు పెడుతూ చట్టసవరణ చేయటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వా పోయారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టసవరణ పూర్తిగా లోపభూయిష్టమైనదని మండిపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థను నియంత్రించే అత్యున్నత సంస్థ రిజర్వ్ బ్యాంక్ చట్ట సవరణ అమలుకు ఉత్సాహం ప్రదర్శించటం సమంజసం కాదన్నారు. బ్యాంకింగ్ చట్టసవరణ అంశంలో దాఖలైన అన్ని హైకోర్టుల కేసులను మద్రాస్ హైకోర్టుకు బదిలీచేసిన నేపథ్యంలో ఆ కోర్టు తీర్పువచ్చేవరకు వేచిచూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక బ్యాంకింగ్ నియం త్రణ చట్టసవరణల అమలుకు పూనుకుంటే అర్బన్ బ్యాంకుల పట్ల ప్రజల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్ర ప్రభుత్వ చట్టసవరణకు వ్యతిరేఖంగా జాతీయస్థారు లో చర్చలు జరిగాయనీ, కేంద్ర ప్రభుత్వ వైఖరిని జాతీయ అర్బన్ సమాఖ్య తీవ్రంగా పరిగణిస్తోందని రాఘవేంద్రరావు తెలిపారు. అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధమైనట్లు చెప్పారు.

**రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులకు ప్రభుత్వం ఎన్నికలు జరపాలి**

రాష్ట్రంలో అర్బన్ బ్యాంకులకు ప్రభుత్వం ఎన్నికలు జరపాలని చలసాని రాఘవేంద్రరావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 44 అర్బన్ బ్యాంకులుంటే 119 సంవత్సరాల నుంచీ ఉన్న బ్యాంకులు 22 ఉన్నాయన్నారు. 20 బ్యాంకులకు ఎప్పటినుంచో ఎన్నికలే లేవనీ, ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే కుప్పంలో అర్బన్ బ్యాంకుకీ, మచిలీపట్నం, గుడివాడ తదితర బ్యాంకులకు ఎన్నికలు లేవన్నారు. కారణాలు లేకుండా ప్రభుత్వాలు ఎన్నికలు వాయిదా వేస్తున్నాయనీ, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల పాలకుల చిత్తశుద్ధికి ప్రభుత్వాల వైఖరి నిదర్శనమన్నారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టంతో ఆర్బిఐకు చాలా అధికారాలు ఉన్నాయనీ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అర్బన్ బ్యాంకులకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. పార్టీ నాయకులను పెట్టి నియామకాలు చేయటం సమర్థనీయం కాదనీ, ఈ తరహా చర్యలతో ప్రజాస్వామ్య స్ఫూర్తి లోపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విశాఖ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు ఉన్నారు.

## ఎమ్మెల్యే మండలిని ఆహ్వానించిన కలకత్తా తెలుగు సంఘం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** కలకత్తాలో స్టూడెంట్స్ అసోసియేషన్, టీటాఘడ్ తెలుగు స్టూడెంట్స్ లైబ్రరీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర పూజా మహోత్సవానికి అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ను గౌరవ అతిథిగా ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం శనివారం ప్రకటనలు తెలిపారు. తెలుగు సాంస్కృతిక వారసత్వాలను పరిరక్షించడమే ధ్యేయంగా నాలుగు సంవత్సరాలకు ఒకసారి అత్యంత వైభవంగా నిర్వహించే ఈ కార్యక్రమం ఈ ఏడాది జనవరి 23 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరుగుతుందని, మహోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే మండలిని నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు.

## ఘనంగా స్వర్గీయ మండలి శతజయంతి ఉత్సవాల్లో ఏఎంసీ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మండలి రామ్మోహనరావులు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం నాయకులు ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.వెంకటేశ్వరరావు బర్తడే కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొల్లూరిని ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శతజయంతి కమిటీ, గాంధీ క్షేత్రం కమిటీ, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రాజశేఖరస్వామి వారి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహన రావు (కన్నయ్య), అవనిగడ్డ పీఏసీఎస్ చైర్మన్ మాదివాడ రత్నారావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, జనసేన కోడూరు మండల నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, పులిగడ్డ బాలు శ్రీనివాస్, బచ్చు నిరంజనరావు, తోట వెంకటేశ్వరరావు, వాహేదుల్లా, ముళ్ళపూడి శ్రీనివాస రావు, గుడివాక నరహరి, బాలమ్మ, బచ్చు ఆదినారాయణ పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి మెఘా కృష్ణారెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయం

**ఎమ్మెల్యే కుమార్ రాజా**





**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్న మెగఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పీవీ కృష్ణారెడ్డి అభినందనీయులని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండల పరిధిలోని భద్రిరాజుపాలెం గ్రామంలో మెఘా కంపెనీ చైర్మన్ పి.వి కృష్ణారెడ్డి – సుధారాణి దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలోని కస్తూరిబాయి మహిళా మండలికి నూతన కుట్టు మిషన్లు, ఎంబ్రాయిడరీ మిషన్లు పంపిణీ చేశారు. మిషన్ల పంపిణీ అనంతరం శిక్షణ శిబిరాన్ని సుధారాణి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రసంగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృష్ణారెడ్డి చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఇప్పటికే గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకొని ఆ మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టారని, అంతేగాక ఆయన స్వగ్రామైన డోకిపర్రు గ్రామంలో పెద్ద ఎత్తున నిధులను వెచ్చించి గ్రామ రూపురేఖలను మార్చిన ఘనత కృష్ణారెడ్డిదని పేర్కొన్నారు. తమ నియోజకవర్గ పరిధిలోని భద్రిరాజుపాలెంలో వివిధ అభివృద్ధి పనులకు ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృష్ణారెడ్డి పూర్తి సహకారం ఇస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రైతులకు పండుగ అయిన సంక్రాంతి పర్వదినాన ఇటువంటి కార్యక్రమాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. రైతే రాజు అనే నానుడిని నిజం చేస్తూ తమ కూటమి ప్రభుత్వం రైతులకు అన్నివేళలా అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ధాన్యం గిట్టుబాటు ధరను అందిస్తూ సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి వెంటనే నగదును కూడా అందిస్తున్నామన్నారు. దీంతో రైతులకు కూడా తమ ప్రభుత్వంపై ఎంతో నమ్మకం ఏర్పడిందన్నారు. రానున్న ఖరీఫ్, రబీ సీజనులకు ఇప్పటి నుండే అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు.

సాగు కాలువలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు రైతుల భాగస్వామ్యంతో నీటి సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి తరుణంలో సంక్రాంతి పర్వదినాన మహిళలకు ఆర్థికంగా చేయూతను అందించేందుకు మేఘా కృష్ణారెడ్డి దంపతులు మహిళా మండలికి సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కృష్ణారెడ్డి దంపతులు అందించిన కుట్టు మిషన్లు ఎంబ్రాయిడరీ మిషన్ లతో మహిళలకు శిక్షణ అందించి ఆర్థికంగా వారు బలోపేతం అయ్యేందుకు సంపూర్ణ సహకారం అందించాలని కస్తూరిబాయి మహిళా మండలి సభ్యులను ఎమ్మెల్యే కోరారు. అలాగే మహిళలు కూడా ఏకాగ్రతతో అవసరమైన శిక్షణను తీసుకుని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. కాగా ఈ గ్రామానికి సంబంధించి తమకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక కోటి12 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో సీతారామస్వామి దేవాలయం కళ్యాణ మండపం నిర్మాణానికి 50 లక్షల రూపాయలు, ఆంజనేయస్వామి దేవస్థానం పురోహితుల గృహ నిర్మాణానికి 30 లక్షల రూపాయలు, రాజరాజేశ్వరి దేవస్థానం అభివృద్ధికి 22 లక్షల రూపాయలు, ఈ మూడు దేవాలయాల ధూప, దీప, నైవేద్యాలకు పదివేల రూపాయలు, శ్రీవాణి ట్రస్ట్ కు 10 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఆయా పనులు ప్రస్తుతం జరుగుతున్నాయని త్వరలో పూర్తికానున్నాయని కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి దంపతులు, గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, ఉపసర్పంచ్ చాగంటి తిరుమల్ రెడ్డి, విజయరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చాగంటి తిమ్మారెడ్డి, ప్రతాపరెడ్డి, రామకృష్ణ, ఉదయ భాస్కర్, కస్తూరిబాయి మహిళా మండలి అధ్యక్షురాలు ఆళ్ళ మాధురి, మహిళా మండలి సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ఏ.కొండూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకి 12 వ పిఆర్సి కమిటీ వేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుందరయ్య పేర్కొన్నారు. ఏ కొండూరులో శనివారం పర్యటించారు. కంభంపాడు లో యుటిఎఫ్ మండల నాయకులు తో కలిసి సుందరయ్య మాట్లాడుతూ ఉద్యోగుల, ఉపాధ్యాయులకీ 12వ పిఆర్సి కమిటీ వేయుట ఇప్పటికే రెండున్నర సంవత్సరాలు ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లోగా ఉద్యోగులకు 29% మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఉద్యోగులు పదవి విరమణ చేసిన వారికి గ్రాట్యుటీ 18 నెలల నుండి పెండింగ్లో ఉండటం వల్ల రిటైర్ అయిన ఉద్యోగుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని వెంటనే రిటైరైన అయిన వారి గ్రాట్యుటీ, ఆర్జిత సెలవులు,హాఫ్ పే లీవ్, జీ.ఐ.ఎస్ బకాయిలు చెల్లించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న లక్ష మంది ఉపాధ్యాయులు 2010 ముందు నియామకం పొందిన వారు టెట్ పాస్ కాకపోతే వాలంటరీ రిటైర్మెంట్ చేసి పంపాలి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలు నుండి మినహాయింపు ఇచ్చుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టంలో కూడా సవరణ చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుడికి మినహాయింపు ఇచ్చే విధంగా యన్ సి.టీ. నిబంధనలు రూపొందించాలన్నారు. ఉపాధ్యాయులకి బోధనేతర పనులు తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బి.అర్జున రావు, బి.వి.దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

పమిడిముక్కల మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరంకిలాకు ఇరిగేషన్ బంగ్లా ఆవరణలో శనివారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పమిడి ముక్కల మండల కమిటీ ఆధ్వర్యంలో 2026 వైఎస్ఆర్సిపి క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్ బాబు, మండల వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా దియానత్ అలీ, కృష్ణా జిల్లా వాలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షులు పోలిమెట్ల వంశీకృష్ణ, జిల్లా పార్టీ కార్యదర్శి తిరుమలశెట్టి బోసుబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి చంద్రపాల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు గొర్కిపూడి బుజ్జి, కనుమూరి వెంకటేశ్వరావు, షేక్ ఇధయతుల్లా, మండల పార్టీ కార్యదర్శిలు కాగిత శ్రీరామమూర్తి, కంబపు లక్ష్మయ్య, పామర్రు నియోజకవర్గ డాక్టర్స్ విభాగం అధ్యక్షులు దిట్టకవి వెంకటశ్రీనివాసాచార్యులు, ముస్లిం మైనార్టీ పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రైతు విభాగం పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు మర్రి బాబురావు, ఎంపీటీసీ సభ్యుడు గురిందపల్లి వంశీ, పార్టీ సీనియర్ నాయకులు కొణతం శివరామకృష్ణ, అక్కినేని సతీష్, పెనుమత్స రమేష్, పరహత్ అబ్బాస్, బొల్లా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ 31వ వర్ధంతి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### జనవరి 18న బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా కార్యక్రమం

### సేవా కార్యక్రమాలు, అన్నదానం నిర్వహణ

### పాల్గొననున్న మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనవరి 18న జరగనున్న నందమూరి తారక రామారావు 31వ వర్ధంతి కార్యక్రమాలపై పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, సీనియర్ టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్, జిల్లా పార్టీ కార్యదర్శి గోపు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి , అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఐ. దిలీప్, పార్టీ నాయకులు పిప్పళ్ళ వెంకన్న, తలారి సోమశేఖర్,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ కాటం మధుసూదన్ రావు తదితరులు మాట్లాడుతూ , జనవరి 18న బస్టాండ్ సెంటర్‌లో ఉన్న తారక రామారావు విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర పూలమాలలు అర్పించి నివాళులు ఘటిస్తారని, అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో కూడా మంత్రి గారు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి అక్కుమంతి రాజా ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులను విక్రయించాలి



చల్లపల్లి, మేజర్ న్యూస్ : ఎమ్మార్పీ ధరలకే పురుగు మందులు, ఎరువులను విక్రయించాలని చల్లపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి కె.మురళీకృష్ణ వ్యాపారులకు స్పష్టం చేశారు. చల్లపల్లి మండల పరిధిలోని లక్ష్మీపురం, మాజేరు గ్రామాల్లో పురుగుమందుల దుకాణాలను ఏవో తనిఖీ చేశారు. రైతులకు కొనుగోలు చేసిన పురుగుమందులతో కూడిన సంతకంతో ఉన్న రశీదులను తప్పనిసరిగా ఇవ్వాలనీ, వ్యవసాయశాఖ ద్వారా పూర్తి అనుమతులు పొందిన మందులనే విక్రయిం చాలన్నారు. స్టాకు, ధరల వివరాలను ప్రదర్శించాలనీ, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఏఏలు కె. నిహారిక, యువశ్రీలు పాల్గొన్నారు.

## శివరామదుర్గాపురంలో ముగ్గుల పోటీలు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు శివరామదుర్గాపురం పద్మశాలిపేటలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీ భద్రావతీ సమేత భావనారుషి ఆలయంలో పద్మశాలిపేట యువత ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అం దచేశారు. ఉపాధ్యాయిని యార్లగడ్డ నాగరాణి న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, కె.భార్గవి, కె. నాగజ్యోతి, టి. లావణ్యలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

## పి-4 పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేత



పమిడిముక్కల మేజర్ న్యూస్: మండల పరిధిలోని కపిలేశ్వరపురం గ్రామంలో ఈడుపుగంటి చిట్టిబాబుకు ఇంటి నిర్మాణం నిమిత్తం పి-4 పథకంలో భాగంగా తాతినేని ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చారిటబుల్ ట్రస్ట్ అధినేత తాతినేని విజయ్ 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా విజయ్‌ను ఎమ్మెల్యే కుమార్ రాజా అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లిపర బాబి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## శ్రీలేఖకు జనసేన ఇంచార్జ్ బండి ఆర్థిక ప్రోత్సాహం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : బండి రామకృష్ణ మాట్లాడుతూ, బందరు మండలం క్యాంబెల్ పేటకు చెందిన పెదశింగు రాము కుమార్తె చిరంజీవి యువ శ్రీలేఖ అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరం దంత వైద్యను అభ్యసిస్తుందని అన్నారు. పేదరికంలో ఉండి పిల్లలను ఉన్నత స్థితిలో చూడాలనే పెదశింగు రాము తల్లిదండ్రులకు ఆదర్శమని, శ్రీలేఖ వైద్య విద్యను అభ్యసించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి సమాజానికి తన వైద్యవృత్తి ద్వార సేవలు అందించాలని అభిలాషించి శ్రీలేఖను ఆశీర్వదించి పదివేల రూపాయల ప్రోత్సాహాన్ని అందించామని పేదవారికి ఉచితంగా వైద్యాన్ని అందించాలని కోరానన్నారు. తల్లిదండ్రులు పిల్లలకి ఇచ్చే విలువైన సంపద కేవలం విద్య మాత్రమేనని విద్య ద్వారానే పిల్లలు సమాజంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని,కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు, రాము, శ్రీలేఖ తదితరులున్నారు.

## ఘనంగా ఏఎంసీ చైర్మన్ కొల్లూరి జన్మదిన వేడుకలు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ జడ్పిటిసి ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొల్లూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బర్తడే కేక్ ను కొల్లూరి కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు కొల్లూరిని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మండలి రామ్మోహనరావు,, బండే రాఘవ, ఘంటసాల కన్నయ్య, ముళ్ళపూడి శ్రీనివాసరావు, కంచర్ల ఆనంద్, దాసినేని శ్రీనివాసరావు, కొల్లూరు వాసు, మేగావత్ గోపి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



పామర్రు మేజర్ న్యూస్: పామర్రు టౌన్‌లో వీరంకి అనురాధకు సీఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయం మంజూరు కాగా ఆ చెక్కును స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు. శనివారం సాయంత్రం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఆమెకు మంజూరైన 42,712 రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె పరిస్థితి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్, పరసా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాంబాబును పరామర్శించిన ఎమ్మెల్యే కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్: పామర్రు టౌన్‌లో ఈదే రాంబాబు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శనివారం ఆయనను పరామర్శించారు. రాంబాబు గృహానికి స్థానిక నాయకులతో కలిసి వెళ్లిన కుమార్ రాజా ఆయన పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పరసా సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపుతుంది

**యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి**
**రాష్ట్రాభివృద్ధిలో భాగం కావాలి**

**గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారుల్ని బెదిరించింది**

**కూటమి ప్రభుత్వం వేధించదుడ అండగా ఉంటుంది**

**పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో**
**గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు గేమ్ ఛేంజర్**

**దేశ కాలుష్యరహిత ఇంధన ప్రయాణంలో కీలక మైలురాయి**

**పునరుత్పాదక ఇంధన రంగంలో**
**రాష్ట్రాన్ని అగ్రపథాన నిపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**ఆ దిశగా వేసిన బలమైన అడుగు**
**ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ**

**ప్రభుత్వాలు మారినా పాలనా విధానాలు స్థిరంగా ఉండాలి**

**కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్**
**ఆమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**






**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు– రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులు పెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవ'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడిదారులకు సానుకూల వాతావరణం కల్పిస్తున్నామన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ని అగ్రగామిగా నిలిపే దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక మైలురాయి అని చెప్పారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్‌తో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియా–గ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సృష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయిన చలమలశెట్టి అనిల్‌కి, మహేష్‌కి అభినందనలు తెలియజేస్తున్నాను.

**క్లీన్ ఎనర్జీ పాలసీతో విధానపరమైన స్పష్టత ఇచ్చాం**

గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ సహకారంతో, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుంది. ఆ ప్రయత్నాల్లో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. పునరుత్పాదక ఇంధన రంగాన్ని ప్రోత్సహిస్తూ, ఆ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందుకు ఏఎం గ్రీన్ ఎనర్జీ ముందుకు రావడం ఆనందదాయకం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం వేసిన బలమైన అడుగు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024. ఈ పాలసీ రాష్ట్రాన్ని భవిష్యత్ పునరుత్పాదక ఇంధన సామర్థ్య కేంద్రంగా, పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తి హబ్‌గా తీర్చిదిద్దబోతోంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి శుద్ధ ఇంధనాల ఉత్పత్తికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించగలిగితే పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఇప్పటికే కూటమి ప్రభుత్వం విధానపరమైన స్పష్టత ఇచ్చింది. గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానం కావాలి. అదే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ విధానం. క్లీన్ ఎనర్జీ పాలసీని సద్వినియోగం చేసుకుంటూ ఈ రోజు ఏఎం గ్రీన్ సంస్థ మన కాకినాడలో దేశంలోనే మొట్టమొదటి మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దేశ కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో చారిత్రక మైలురాయిగా అభివర్ణించవచ్చు.

**గ్రీన్ అమ్మోనియా రాష్ట్ర సుస్థిర అభివృద్ధి సాధనలో బలమైన అడుగు**

ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన సాయంతో నీటిని ఎలక్ట్రాలిసిస్ చేయడం ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియలో వాతావరణంలోని కర్బన ఉద్గారాలను పూర్తిగా క్లీన్ చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కీలక అడుగు. ఏఎం గ్రీన్ సంస్థ ఏడాదికి 0.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా సరఫరా చేసేందుకు జర్మనీకి చెందిన ప్రముఖ ఇంధన సంస్థ ఖఅఅజూవతీ తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇది భారత దేశం నుంచి యూరోపియన్ దేశాలకు జరుగుతున్న తొలి శుద్ధ ఇంధన ఎగుమతి ఒప్పందం.

ఈ చారిత్రాత్మక ఒప్పందానికి ఆంధ్రప్రదేశ్ కేంద్ర బిందువుగా ఉండడ మనందరికీ గర్వకారణం. గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు దేశ, రాష్ట్ర సుస్థిర అభివృద్ధి సాధనలో బలమైన అడుగు. వ్యవసాయం నుంచి రవాణా వరకు అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు ఇది ఉపయోగపడుతుంది. రవాణా, పారిశ్రామిక, జల రవాణా రంగాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఎరువుల తయారీ, విద్యుత్ ఉత్పత్తి, పారిశ్రామిక రంగాల్లో కర్బన ఉద్గారాలను తగ్గిస్తుంది. క్రూడ్ ఆయిల్ ప్రమేయం లేకుండా ఎరువులు తయారు చేయడం, ఫార్మా, రసాయిన, ప్లాస్టిక్ ఆధారిత పరిశ్రమల్లో ముడి పదార్థంగా గ్రీన్ అమ్మోనియా ఉపయోగపడుతుంది. వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా వాతావరణంలో మార్పులను నిలవరించవచ్చు. ఒక్క సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను తగ్గించినా బలమైన మార్పు వస్తుంది. ఉప్పాడలో సముద్ర జలాలు ముందుకు వచ్చేస్తున్నాయంటే అందుకు భూతాపం పెరగడమే కారణం. ఇలాంటివి తగ్గించేందుకు ప్రపంచ దేశాలన్నీ క్రూడ్ ఆయిల్ ప్రమేయంలేని గ్రీన్ ఎనర్జీ తయారికీ పెద్దపీట వేస్తున్నాయి.

**గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది**

గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి ఎన్నో దీర్ఘకాలిక లాభాలు కలగనున్నాయి. ఇది రాష్ట్రాన్ని విద్యుత్ రంగ సంక్షోభం నుంచి బయటపడేస్తుంది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు రద్దు చేసి, పునః సమీక్ష పేరిట విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసింది. కియా లాంటి సంస్థ ప్రతినిధులపై కూడా బహిరంగ బెదిరింపులకు దిగారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పెట్టుబడిదారులకు సహకరిస్తూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తుంద"న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'గ్రీన్ అమ్మోనియా' భవిష్యత్తులో పెనుమార్పునకు నాంది

**బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది**

**కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెనుమార్పులు**

**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని కోరారు**


**2014లోనే గ్రీన్ ఎనర్జీకి నాంది పలికామన్న చంద్రబాబు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గ్రీన్ అమ్మోనియా భవిష్యత్తులో పెనుమార్పునకు నాంది పలుకుతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన చేశారు. రూ.18 వేల కోట్లతో నిర్మించనున్న గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు ద్వారా ఏటా 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరగనుంది. 1950 మెగావాట్ల ఎలక్ట్రోలైజర్‌ను ఉత్పత్తి చేయనున్న ఏఎమ్ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుతో 8 వేల మందికి ఉద్యోగావకాశలు లభించనున్నాయి. దేశంలోనే అతిపెద్ద పర్యావరణహిత పరిశ్రమల్లో ఒకటిగా ఇది నిలవనుంది. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మరిచిపోకూడదని, మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ ఇది. ఇక్కడ 2027 జూన్ నాటికి మొదటి ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. ఆలోచనలను ఆచరణలో పెట్టేవారు చాలా కొద్దిమందే ఉంటారని వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోందన్న చంద్రబాబు కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెనుమార్పులు వస్తున్నాయన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారని, 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికిందన్నారు. 2024లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికామని సీఎం స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఏపీని తయారు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చిందని, ఇప్పుడు గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ వచ్చిందని అన్నారు. సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్‌లో 20 పోర్టులు వస్తున్నాయని, ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండే దేశం మనదే అని గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి ఏపీ అనుకూలమని అన్నారు. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందన్నారు. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ మన రాష్ట్రానికి వరం అని తెలిపారు. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారని అన్నారు.

ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయని తెలిపారు. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను వెంటనే అమలు చేస్తామని, 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రగా తయారవుతుందని వెల్లడించారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయరంగానికి చాలా మేలు జరుగుతుందన్న చంద్రబాబు ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష అని తెలిపారు. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలని సూచించారు. గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని అన్నారు. యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు వెల్లడించారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో ఏపీకే 25 శాతం వచ్చాయని, ఇటీవల రూ.8.75 లక్షల కోట్ల పెట్టుబడులకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. ఏపీకి ఉన్న అన్ని రకాల వనరులను ఉపయోగించుకుంటున్నామన్నారు. డ్రోన్ ట్యాక్సీలు రావాల్సిన అవసరం ఉందని, రోడ్లపై వాహనాల రద్దీ తగ్గాలని అన్నారు. ఏపీలో ఈ ఏడాదే డ్రోన్ అంబులెన్స్ కూడా ప్రారంభిస్తామని తెలిపారు. మన రాష్ట్రానికి డేటా సెంటర్లు, రోబోటిక్స్ వస్తున్నాయని, నాలెడ్జ్ ఎకానమీలో ముందున్నవారే విజేతలు అవుతారని సూచించారు. రాష్ట్రం నుంచి వందల మంది పారిశ్రామికవేత్తలు తయారుకావాలని ఆకాంక్షించారు. పర్యావరణాన్ని రక్షించుకుంటూ ముందుకు: బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఏఎం గ్రీన్ కంపెనీ పెట్టారని, చలమలశెట్టి అనిల్, మహేశ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఏఎం గ్రీన్ కంపెనీ 495 ఎకరాల్లో ఏర్పాటు కానుందని, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు.

గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకమని అన్నారు. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని వెల్లడించారు. కాలుష్యరహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి అని, రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుందని పవన్ స్పష్టం చేశారు. వివిధ రంగాల్లో కార్బన్ ఎమిషన్స్‌ను పెద్దస్థాయిలో తగ్గిస్తోందని, భూతాపం తగ్గించేందుకు గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు దోహదం చేస్తాయని తెలిపారు. గత ప్రభుత్వం విదేశీ పెట్టుబడిదారులను అనేక ఇబ్బందులు పెట్టిందని, కానీ తమ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అండగా ఉంటుందని వెల్లడించారు. యువతకు ఉద్యోగాల కల్పనకు ఉన్న అవకాశాలు వాడుకుంటున్నాని స్పష్టం చేశారు.

# రేపు దావోస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్ధిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో 19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్ర మంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్ లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్ధిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్య మంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు.

**దిగ్గజ పారిశ్రామిక ప్రతినిధులతో సీఎం ముఖాముఖి**

దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ – ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం ఛైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. ఈ భేటీకి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా హాజరుకానున్నారు. గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్‌తోనూ సీఎం సమావేశం కానున్నారు. ముఖాముఖి భేటీల అనంతరం ఏపీ లాంజ్‌లో నిర్వహించనున్న వన్ ఫ్యామిలీ– వన్ ఎంటర్ ప్రెన్యూర్ ప్యానల్ డిస్కషన్‌కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ సీఎన్ బీసీ ఇంటర్నేషనల్‌కు కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ కాంగ్రెస్ సెంటర్‌లో వరల్డ్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంక్, అనిల్ మూర్తిలతో సీఎం కొద్దిసేపు సమావేశం అవుతారు. ప్రపంచ ఆర్ధిక సదస్సు సెషన్‌లో ఎనర్జీ ట్రాన్సిషన్ లీడర్స్ సమావేశంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. స్విట్జర్లాండ్ ఆర్ధిక వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ హెలెన్ బడ్లిజెర్ అర్టెడా, రాయబారి ఆండ్రియా రౌబర్‌తో సీఎం చర్చలు జరుపుతారు. అలాగే స్విట్జర్లాండ్ పార్లమెంటు సభ్యుడు, భారత– స్విస్ ఫ్రెండ్ షిప్ గ్రూప్ అధ్యక్షుడు నిక్ గుగ్గర్ సహా ఇతరులతో సీఎం సమావేశం కానున్నారు. అనంతరం ఎన్విడియా ఉపాధ్యక్షుడు కాలిస్టా రెడ్మండ్‌తో సీఎం భేటీ అవుతారు. ఇజ్రాయెల్ ఆర్ధిక పారిశ్రామిక విభాగం మంత్రి నిర్ బర్కత్, ఆ దేశ ట్రేడ్ కమిషనర్ రోయ్ ఫిషర్, స్విట్జర్లాండ్‌లో ఇజ్రాయెల్ ఎకనామిక్ ట్రేడ్ మిన్ హెడ్ షిర్ స్లడ్జ్కి తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరపనున్నారు. రెండో రోజు సాయంత్రం జేఎస్ డబ్ల్యూ గ్రూప్ ఛైర్మన్ ఎండీ సజ్జన్ జిందాల్, జెఎస్ డబ్ల్యూ సిమెంట్స్, పెయింట్స్ సంస్థల ఎండీ పార్ధ్ జిందాల్‌తోనూ సీఎం భేటీ అవుతారు. అంతర్జాతీయ కంటైనర్ లాజిస్టిక్స్ సంస్థ మోలర్ మేర్స్క్ సీఈఓ విన్సెంట్ క్లెర్క్ తో సీఎం ముఖాముఖి సమావేశం అవుతారు. ఈ రెండు సమావేశాలకూ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కుడా హాజరు కానున్నారు. అనంతరం జాన్ కాక్రిల్ సంస్థ గ్రూప్ సీఈఓ జీన్ లక్ మారాంగేతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. విజన్ టు వెలాసిటీ– డెప్లాయింగ్ ఇన్నోవేషన్ ఎట్ స్కేల్ పేరిట నిర్వహించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారు.

**ప్రపంచ ఆర్ధిక సదస్సులో వివిధ చర్చలకు సీఎం హాజరు**

దావోస్‌లో మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హొరైసిస్ ఛైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్బుఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్స్ఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. వాతావరణ మార్పులపై ఫైనాన్సింగ్ రీజెనరేషన్ మొబిలైజింగ్ కేపిటల్ పేరిట నిర్వహించే మరో కార్యక్రమంలోనూ ముఖ్యమంత్రి పాల్గొంటారు. మొత్తంగా దావోస్‌లో 36 కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వాల మధ్య జరిగే 3 సమావేశాల్లో పాల్గొంటారు. పారిశ్రామికవేత్తలతో 16 వన్ టు వన్ సమావేశాలు జరగనున్నాయి. 9 రౌండ్ టేబుల్ సమావేశాలు, ప్లీనరీ సెషన్స్‌లో సీఎం పాల్గొంటారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

**ప్రపంచ ఆర్ధిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు**

**ఐబీఎం, గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మేర్స్క్ సంస్థల సీఈఓలతో చర్చలు**

**స్విట్జర్లాండ్, యూఏఈ సహా వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశాలు**

**తొలిరోజు 20 దేశాలకు చెందిన ఎన్నార్టీలతో తెలుగు డయాస్పోరా కార్యక్రమం**

**4 రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం**

**23వ తేదీన భారత్‌కు తిరిగి రానున్న ముఖ్యమంత్రి**

## నేడు ముచ్చింతలలో కళ్ళజోడుల పంపిణీ

**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్:** జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో గత నెలలో పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాల గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో దృష్టిలోపం ఉండి కళ్ళజోడు అవసరమైన 165 మందికి నేడు ముచ్చింతల గ్రామంలో కళ్ళజోడుల పంపిణీ కార్యక్రమం మాజీ శాసనమండలి సభ్యులు, జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ చేతుల మీదుగా కళ్ళజోడులు అందజేయడం అయినది. ఈ కార్యక్రమంలో జనార్ధన్ మాట్లాడుతూ ఈ గ్రామంలొ నాకు చిన్నప్పటినుండి అందరూ తెలుసునని, ముందు బోడపాడుగా పిలిచేవారని, ముచింతాల గ్రామంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రతి బజారును సిసి రోడ్లుగా మార్చామని 2014 నుండి 19 వరకు రాష్ట్రంలో 24 కిలోమీటర్ల పైబడి రోడ్లు వేయడం జరిగిందని, దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారి తదుపరి వచ్చిన ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని మరిచిందని,లేకుంటే టీడీపీ ప్రభుత్వమే కొనసాగినట్లయితే అన్ని గ్రామాలు అభివృద్ధి చెందేవని, సైడ్ డ్రయిన్లు పూర్తి నిర్మాణం చేసేవారమని తెలియజేశారు. అలాగే మున్నేరు ప్రాజెక్ట్ అసంపూర్తి నిర్మాణం వల్ల తవ్వకాలువ కట్ట వరదల వల్ల తెగిపోవటం వల్ల రైతులు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న దానిని గోపాలకృష్ణమూర్తి ప్రస్తావించగా, జనార్దన్ దీనికి శాశ్వత పరిష్కారం చేస్తామని త్వరలో రఘురాం, ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్యతో కలిసి పోలంపల్లి ప్రాజెక్టు విషయమై రైతులకు పూర్తి పరిష్కారం చేసేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేగినీటి గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ మునేరు కు శాశ్వత పరిష్కారం చూపించాలని లేకుంటే ప్రతిసారి వచ్చిన వరదల వల్ల రైతులు నష్టపోతున్నారని రోడ్లు పూర్తిగా దెబ్బతింటున్నాయని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల మునేరు ప్రాజెక్టుపై ఆనకట్ట లోపబోయిష్టంగా నిర్మించుట వల్ల తెలంగాణ లోని రైతులు కూడా దాదాపు 70 ఎకరాలు పైబడి భూములు కోతగురైపోయినవని, ప్రాజెక్టు నిర్మాణ లోపంతో ఇలా జరిగిందని దానికి పూర్తి పరిష్కారం చూపాలని జనార్ధన్‌కి తెలియజేసి నారు. ఈ కార్యక్రమంలో ,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, మాట్లాడుతూ లింగాల గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారని వచ్చే సంక్రాంతికి మా మండలంలో కూడా ఫౌండేషన్ ద్వారా సంక్రాంతి సంబరాలు నిర్వహించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట వెంకట నరసింహారావు, నూకవరపు రాజు, నలజాల రామారావు, పొన్నం రవికుమార్, నెల్లూరు లక్ష్మీనారాయణ, నూకవరపు నాగేశ్వరరావు, చల్లాల శివాజీ, జడ గంగరాజు,కనకపుడి బాబురావు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కుక్క కాటుకు గురైన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే తాతయ్య

**ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణ దిశగా తగు చర్యలు తీసుకుంటాం.. : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలం, ధర్మవరప్పాడు (డీపీ) తండాకు చెందిన భూక్య శ్రీను, కొర్ర నందకిషోర్, గుగులోతు నలిని, గుగులోతు మంగమ్మ, భూక్య సైదమ్మ, ధీరావత్ రమాదేవి, భూక్య దేవి తదితరులు గ్రామంలోని వీధి కుక్కల దాడిలో గాయపడి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కుక్క కాటుకు గురైన బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే గారు, బాధితులందరికీ ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కల నియంత్రణ దిశగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా వివిధ కారణాల చేత హాస్పిటల్లో చేరి చికిత్స పొందుతున్నటువంటి వారిని పరామర్శించారు.



## ఎంపీటీసీ తేజవతు ఉసేనికి నివాళు లర్పించిన తన్నీరు నాగేశ్వరరావు

**వత్సవాయి, మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం, గోపినేనిపాలెం గ్రామంలో ఎంపీటీసీ తేజవతు ఉసేని అనారోగ్యంతో మృతి చెందారు, విషయాన్ని తెలుసుకొని స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో వారి నివాసానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్–ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సందర్శించి, పూలమాలవేసి నివాళులర్పించారు. వారితో పాటుగా రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు గుత్త శంకర్రావు, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్నా), జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి– శ్రీనివాస రావు, ఎంపీపీ కొలుసు రమాదేవి, రాష్ట్ర బీసీ సెల్ విభాగ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా కార్యదర్శి ధారావతు రుప్లా నాయక్, జిల్లా నియో జకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, జగ్గ య్యపేట, వత్సవాయి మండల యువజన విభాగ అధ్య క్షులు సయ్యద్ షాబుద్దీన్, కొట్టే నగేష్ , కట్టా నవీన్, బొప్పిడి నరేష్, కోమటి వెంకటేశ్వరావు, బాణవతు శ్రీనివాసరావు నివాళులర్పించారు.





# కర్తవ్యానికి ప్రశంసల జల్లు..

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామం పాములు కాలువ దగ్గరలో వెస్ట్ బైపాస్‌లో రోజు రోజుకి వాహనాల, ఎక్కువైపోవడంతో పాములకాలువ నుంచి విజయవాడ వైపుగా వెళ్లే వాహనాలు గన్నవరం నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు, గొల్లపూడి నుంచి నైనవరం వైపుగా వచ్చే వాహనాలు రద్దీ ఒక్కసాగిగా ఎక్కువ అవ్వటంతో, వాహనాలు నలుమూలలా ఆగిపోవటం గమనించి అటుగా డ్యూటీ నిమిత్తం వెళ్తున్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిప్రసాద్ వారి కర్తవ్యాన్ని నిర్వహించారు. వాహనాల తాకిడిని అదుపుచేసి ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఇరు వైపుల బారి నుండి అతి బారి వాహనాలు రావటం,వాహనాలు అన్ని ఆగిపోవడంతో దగ్గరుండి ప్రయాణికులకు ఎటువంటి భంగం కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రించారు. అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఎస్ఐ హరిప్రసాద్ చేసిన పనికి హమ్మయ్య బతికి బయటపడ్డాం అన్నట్టుగా పలువురు ప్రయాణికులు ప్రశంసల వర్షం కురిపించారు. సెలవుల ముగించుకుని హైదరాబాద్ తిరుగు ప్రయాణం చేస్తున్న మాకు ఎస్సై హరిప్రసాద్ వల్ల కాస్త ఊరట లభించింది అని కారులో వెళ్తున్నా బసవయ్య కుటుంబం సభ్యులు అన్నారు. ఈ నాలుగు వైపులా రోడ్డు మీద ప్రమాదాలు జరగకుండా ఉండేలా అన్ని వైపుల స్పీడ్ బ్రేకర్స్ వేసేటట్లు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.


# శ్రీకృష్ణదేవరాయలు జయంతిని స్మరించుకోవడం ప్రతి భారతీయుని కర్తవ్యం

**గన్నవరం, జనవరి 17, మేజర్ న్యూస్ :** భారతీయ చరిత్రలో అజరామరమైన వెలుగురేఖగా నిలిచిన శ్రీకృష్ణదేవరాయలు నాయకత్వం, సేవాభావం, దేశభక్తి యుగయుగాల పాటు తరతరాలకు ప్రేరణగా నిలిచి, సమాజ నిర్మాణానికి దివ్యదీపంలా మార్గదర్శకంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిద్దామని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. విజయనగర సామ్రాజ్యాన్ని కేవలం రాజకీయ శక్తిగా కాకుండా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, విద్యా వికాసాల సమ్మిళిత సువర్ణయుగంగా మలిచిన మహానాయకుడు, ధర్మస్వరూపుడు, ప్రజాహిత పరిరక్షకుడు, కవి, కళా పోషకుడు అయిన శ్రీకృష్ణదేవరాయలు జయంతిని స్మరించుకోవడం ప్రతి భారతీయునికి గౌరవనీయమైన కర్తవ్యమని వెంకట్ అన్నారు. ప్రజల సంక్షేమమే రాజ్యపాలన యొక్క పరమ లక్ష్యంగా, న్యాయం ధర్మంసామాజిక సమానత్వాన్ని తన పాలనకు పునాదులుగా నిలిపి, ఆయన రాజ్యాధికారం ప్రజాసేవగా మలిచారని పేర్కొన్నారు. విద్యా వికాసం, సాహిత్య ఉద్ధానం, కళల పరిరక్షణ, ఆలయ నిర్మాణాల ద్వారా భారతీయ సంస్కృతికి శాశ్వత వైభవాన్ని అందించిన దూరదర్శి పాలకుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని వెంకట్ అన్నారు. రాయల్ జయంతి సందర్భంగా వారి జీవితం, పాలన, ఆదర్శాలు మన హృదయాల్లో శాశ్వతంగా ప్రతిధ్వనిస్తూ, వ్యక్తిగత జీవనంలో నైతికతకు, సామాజిక జీవనంలో సేవాభావానికి, జాతీయ జీవితంలో దేశభక్తికి ప్రతీకలుగా మారి, సమాజాన్ని సమృద్ధిసౌభ్రాతృత్వసమానత్వ దిశగా నడిపించాలని వెంకట్ ఆకాంక్షించారు.



# యూనియన్ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు కోసం నిర్మించిన భవనంలో యూనియన్ కార్యాలయాన్ని తక్షణమే ఖాళీ చేయించాలని లంకిశెట్టి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ క్లబ్ 2003 జూన్ 27వ తేదీన లక్షల రూపాయలు కేటాయించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మచిలీపట్నంలో ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉండే విధంగా పరిచారుకుల పాకశాల, చిన్నారుల స్నానాలు గదిని ఏర్పాటు చేసిన భవనమును చట్ట వ్యతిరేకంగా దాత ఆశయాలను తుంగలోకి తొక్కి ఆ భవనంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ యూనియన్ బిల్డింగ్‌గా ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ప్రశ్నించారు. శనివారం మచిలీపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ రోగుల కోసం నిర్మించిన బిల్డింగులో యూనియన్ బిల్డింగ్ ఏర్పాటు చేయడం ఆ బిల్డింగులో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి కేటాయించిన కుర్చీలను ఉపయోగించుకోవడం ఇది అధికార దుర్వినియోగం కాదా అని బాలాజీ ప్రశ్నించారు. ఈ అక్రమ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి తక్షణ విచారణ జరిపించాలని బాలాజీ కోరారు. యూనియన్ బిల్డింగును ఖాళీ చేయించి దాతలు ఏ ఉద్దేశంతో బిల్డింగ్ నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని బాలాజీ కోరారు. చాలామంది చంటి పిల్లలకు స్నానాలు చేయించడానికి తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన తర్వాత వారి కొరకు పత్యంతో కూడిన వంటకాలు చేయడానికి సదుపాయాలు లేక రోగులు ఇబ్బందులు పడుతున్న విషయం అధికారులకు కనిపించటం లేదా అని బాలాజీ ప్రశ్నించారు. జిల్లా ముఖ్య కేంద్రంలో ప్రధాన ఆస్పత్రిలో అంబులెన్సులు అన్నివేళలా అందుబాటులో ఉంచాలని కూడా బాలాజీ డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో లోపల అంబులెన్సులు అందుబాటులో లేకపోవడం వలన ఆసుపత్రి బయట ప్రైవేటు అంబులెన్సులు ఎక్కువ సంఖ్యలో ఉండి వేలాది రూపాయలు రోగుల నుండి వసూలు చేస్తున్నారని దీనిపై కూడా చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

# విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విస్తృతంగా యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టమని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జున రావు అన్నారు. శనివారం బయాలజీస్ట్, మలేరియా సిబ్బందితో యాంటీ లార్వా ఆపరేషన్ విస్తృతంగా చేప్పటాలని ఆదేశించారు. సైడ్ డ్రైన్ లలో నీటి నిలువల వల్ల కాలువలో దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశాలు ఉన్నందున వాటిలో డిసిల్టింగ్ ప్రక్రియను పూర్తి చేసి, సైడ్ డ్రైన్ లో నీటి ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా పరిశుభ్రపరిచి, యాంటీ లార్వా ఆపరేషన్‌లో భాగంగా దోమలు ఉత్పత్తి చెందకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే, ఫోగ్గింగ్ చెయ్యాలని అన్నారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కలను పరిశుభ్రపరచటమే కాకుండా ఎం.ఎల్ ఆయిల్ స్ప్రే చేసి, కలవపైన దోమలు ఉత్పత్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు మలేరియా సిబ్బంది బోట్ల సహాయంతో గొర్రెపుడెక్కలను తొలగించి, కాల్వ ప్రవాహంలో ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకొని ప్రజలకు దోమల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రవేశపెట్టిన శ్రీనిధి

### తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శనివారం కానూరు పంచాయతీలోని కానూరు గ్రామంలో కృష్ణజిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో స్త్రీ నిధి పథకం క్రింద 5 గ్రూప్‌లకు 2550000 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. స్త్రీ నిధి పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రవేశపెట్టిన పథకం,దీని కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు తక్కువ వడ్డీకి ఈ పథకం మహిళల వ్యాపార, వ్యక్తిగత అవసరాలకు ఉపయోగపడుతుంది. మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. తక్కువ వడ్డీకి రుణాలు అందించారు. మహిళలు సొంతంగా వ్యాపారాలు చేసుకోవడానికి, ఇతర ఆర్థిక అవసరాల కోసం ఈ రుణాలు ఉపయోగపడతాయి. జిల్లాలని స్త్రీ నిధి సంబంధిత ప్రభుత్వ అధికారులు ఈ పథకం ద్వారా రుణాలు మంజూరు చేశారు. ఋణం పొందిన మహిళలు తక్కువ వడ్డీతో, సులభమైన వాయిదాలలో చెల్లించవచ్చు. ఈ కార్యక్రమంలో ఎపిఎం రాజు గోవింద్, పీత రాము, వెల్ఫేర్ శ్యామ్, విజయ్ బుకుకీపర్ లక్ష్మీ, ఆది లక్ష్మీ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బిసిసిఐ అబ్జర్వర్‌గా కెడిసిఎ సెక్రటరీ రవీంద్ర చౌదరి



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీ నాగపూర్‌లో జరిగే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ మొదటి టి-ట్వంటీ మ్యాచ్ కి అబ్జర్వర్‌గా కెడిసిఎ (కృష్ణ డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్) సెక్రటరీ ఎమ్. రవీంద్ర చౌదరి నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎమ్.రవీంద్ర చౌదరికి అభినందనలు తెలిపింది. గత 40 సంవత్సరాలుగా క్రికెట్‌కి అందిస్తున్న సేవలకి ఎమ్. రవీంద్ర చౌదరికి తగిన గుర్తింపు లభించందని క్రికెట్ అభిమానులు, క్రికెట్ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999